# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి: 01 | సంచిక: 257 | హైదరాబాద్ | సోమవారం | 03-02-2025 | పేజీలు: 06 | వెల 4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# చేతనైతే కృష్ణ నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు..

## సీఎం వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం

సీఎంకు హరీష్‌రావు సవాల్ | కాంగ్రెస్ పాలనపై ఆరోపణలు



వనపర్తి వేదికగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. "రేవంత్ రెడ్డి నీకు చేతనైతే కృష్ణ నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయినా పాత చింతకాయ పచ్చడి వాగుడే వాగుతున్నాడు. కేసీఆర్ ను తిట్టడం తప్ప ప్రజలకు పనికొచ్చే విషయం ఒక్కటి కూడా మాట్లాడడం లేదు. కన్న తల్లికి పట్టెడన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు

మిగతా 2వ పేజీలో



# రెస్క్యూలో రోబోలు

- విపత్తులో విపక్షాల రాజకీయం తగదు
- సహాయక చర్యలను పర్యవేక్షించిన సీఎం
- ఎస్ఎల్బీసీలో టన్నెల్‌లోకి వెళ్లి పరిశీలన
- కన్వేయర్ బెల్ట్ పనిచేయకపోవడం వల్ల మట్టి తొలగింపులో జాప్యం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ప్రాజెక్టు ఆలస్యం
- ప్రతిపక్షాలూ కలిసి రావాలన్న సీఎం రేవంత్

**మహబూబ్ నగర్, మార్చి 02(ప్రజాక్షేత్రం) :** విపత్తులు సంభవించినప్పుడు రాజకీయాలను పక్కన పెట్టి, సమస్య పరిష్కారానికి ప్రతిపక్షాలు తమతో కలిసి రావాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందని సూచించారు. వనపర్తి సభ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా నేరుగా ఎస్ఎల్బీసీ వద్దకు చేరుకుని, టన్నెల్‌లో జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టన్నెల్‌లోకి వెళ్లి పరిశీలించారు. వీలైనంత త్వరగా సహాయక చర్యలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్బీసీ నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం 32 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులను చేపట్టిందని, అయితే రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పనులు చేపట్టిన సంస్థలకు బకాయిలు చెల్లించకపోవడంతో, విద్యుత్ బకాయిల కారణంగా పనులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడిందని తెలిపారు. దీంతో టన్నెల్ పనులు అర్థాంతరంగా

మిగతా 2వ పేజీలో

## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం!

- ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించిన కేటీఆర్
- కేసీఆర్ మీద ఉన్న కోపం రైతులను గోస పెడుతున్నారు
- వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది
- మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు



02

## వీహెచ్ తీరుపై ఏఐసీసీ ఆగ్రహం.. స్పందించిన హనుమంతరావు..

- వీహెచ్ ఇంట్లో కాపు నేతల సమావేశం
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఏఐసీసీ
- స్పందించిన వీహెచ్‌హనుమంతరావు
- సమావేశంపై క్లారిటీ ఇచ్చిన వీహెచ్



02

## మేనల్లుడికి మాయావతి షాక్..

- ఆకాష్ ఆనంద్ ను అన్ని పదవుల నుంచి తొలగింపు
- బీఎస్పీ అధినేత్రి మాయవతి కీలక నిర్ణయం



02

## పేరుకే గ్రేటర్ విశాఖ...!

- స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి స్థానం ఎలా వస్తుంది...!
- పనిముట్లు పరికరాలు లేకుండా పని ఎలా చేస్తాము...!
- జీవీఎంసీ పారిశుద్ధ శ్రామికులు ఆందోళన...!

04

## ఏపీలో 7 ఎయిర్ పోర్టులు.. తెలంగాణాలో మాముగనూరు రెండోది..

- హైదరాబాద్ లో మాత్రమే విమానాశ్రయం ఉంది
- రాష్ట్రంలో మాముగనూర రెండోవది
- దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయం మమునూరు
- కాకతీయుల చరిత్ర కలిగిన వరంగల్ లో నిర్మించడం హర్షణీయం
- మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి వ్యాఖ్యలు



02

## కేంద్ర మంత్రి కుమార్తెకు వేధింపులు..

- తన కుమార్తెను కొంత మంది యువకులు వేధించారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



02

## అవినీతి ఉద్యోగులపై ఏసీబీ నజర్

**గత ఒక్క నెలలోనే 17 కేసుల నమోదు**

**23 మంది ఉద్యోగుల అరెస్ట్**




**తెలంగాణ బ్యూరో, మార్చి 02(ప్రజాక్షేత్రం)** అవినీతి నిరోధక శాఖ దూకుడును కొనసాగిస్తున్నది. ఆమ్యామ్యాలకు మరిగి లంచాలు మింగుతున్న ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ వల వేసి రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకుంటున్నది. అధికారాన్ని అడ్డు పెట్టుకొని సంపాదించిన డబ్బుతో భారీగా ఆస్తులు కూడబెట్టుకుంటున్న లంచావతారాల గుట్టును రట్టు చేస్తున్నది. ఒక్క ఫిబ్రవరి నెలలోనే 17 కేసులు నమోదు చేసిన ఏసీబీ అధికారులు పలువురు ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో

## కివీస్ పై భారత్ ఘన విజయం




02

# చేతనైతే కృష్ణ నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు..

(మొదటి పేజీ తరువాయి )

వల్లించడమే తప్ప పాలమూరుకు ఒరగబెట్టిందేమీ లేదు. నిజానికి పాలమూరు బిడ్డలు పనిమంతులు, రేవంత్ కు మాత్రం మాటలు ఎక్కువ చేతలు తక్కువ. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ కు కృష్ణా బేసిన్ లో ఉన్న ప్రాజెక్టుల గురించే కాదు, ఏ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. 68 శాతం కృష్ణ పరివాహక ప్రాంతం ఉన్న తెలంగాణ, 60 ఏండ్ల పాటు కృష్ణా జలాలు దక్కక అలమటించిందంటే అది ఎవరి పాపం? బంగారం పండే నల్లరేగడి భూములు ఉన్న పాలమూరు జిల్లాను వలసల జిల్లాగా మార్చిన వంచకులు మీ కాంగ్రెస్ ముఖ్యమంత్రులే కారణం. తెలంగాణను కరువు కాటకాల పాలు చేసి 60 ఏండ్లు ఘోర కలిని సృష్టించింది కాంగ్రెస్. తెలంగాణ ఉద్యమం నడుస్తుంటే బాబుకి ఊడిగం చేసిన రేవంత్ ఇప్పుడు బాబును నొప్పించకుండా కృష్ణాజిల్లాల గురించి మాట్లాడాలనుకుంటు న్నాడు. కాంగ్రెస్ మంజూరు చేసిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని రేవంత్ అనడం జోక్ ఆఫ్ ద మిలీనియం.” అని హరీష్‌రావు పేర్కొన్నారు.

ఒకవైపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు అడ్డుకోవడానికి కేసుల మీద కేసులు వేసి ఆలస్యమయ్యేటట్టు చేసింది మీ కాంగ్రెస్ నాయకులు కాదా? అని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నించారు. “మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతిక పరమైన విషయాలు నిర్లక్ష్యం చేసి ఆదరబాదరగా ఎస్ఎల్బీసీ పనులు పరిగెత్తించారు. కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యు కుహరంలోకి నెట్టారు. వారి ప్రాణాలు బలితీసుకొని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారు. నీకు నిజాయితీ ఉంటే ఎస్ ఎల్ బి సి ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు! దోషులు ఎవరో తేల్చు! పచ్చి అబద్ధాలు, పిచ్చి సెంటిమెంట్లు నోటికి వచ్చినట్టు కారు పూతలు బంద్ చెయ్. ఒర్రితే పనులు కావు ఒళ్ళు వంచి పని చేస్తే పనులవుతాయి. 15 నెలలు అయినా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం. నిధులు ఖర్చు చేయకుండానే 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు అయ్యాయా? మీ హయాంలో డిండి ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అది అసలు నిజం. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనులు ఆగలేదు కనుకే రేవంత్ రెడ్డి అపుడు ఏం మాట్లాడలేదు. కేసీఆర్ అంటే పచ్చని పంటలు, రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్ధాలు అని ప్రజలకు స్పష్టంగా అర్థమైంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యథేచ్ఛగా రోజుకు 10వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నరు. ఇదేందని మేము ప్రశ్నిస్తే అడ్డుకోవాల్సింది పోయి, మా మీద రంకెలు వేస్తున్నరు. నీకు చాతనైతే కృష్ణ నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు. బీజేపీతో పగలు కుస్తీ రాత్రి దోస్తీ. ఎస్ ఎల్ బి సి ప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులను ఆపారు ఎందుకు? బిజెపికి స్వాగతం పలికారు ఎందుకు? ఇప్పటివరకు ప్రమాదం పై పల్లెత్తు మాట మాట్లాడలేదు బీజేపీ. ఎస్ ఎల్ బి సి ప్రమాదంపై ఎన్డీఎస్ ఎ స్పందించదు, చిన్నారెడ్డి చేసిన ఆరోపణలపై సిబిఐ, ఈడి, ఐటీ విచారించవు. ఒకరు కొట్టినట్టు, మరొకరు ఏడ్చినట్టు చేసే డ్రామాలు బంద్ చేయండి. ఇద్దరు కలిసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టకండి.” అని బీఆర్ఎస్ అధినేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## న్యూజిలాండ్ పై ఘన విజయం సాధించిన భారత్




**దుబాయ్,మార్చి 02(ప్రజాక్షేత్రం):** ఛాంపియన్ ట్రోఫీ 2025 లో భాగంగా టీమిండియా న్యూజిలాండ్ మధ్య జరిగిన కీలక మ్యాచ్ లో న్యూజిలాండ్ పై టీమిండియా 44 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదటగా బ్యాటింగ్ చేసిన టీమిండియా గిల్,రోహిత్,కోహ్లీ నిలకడగా ఆడకపోయినా శ్రేయస్ అయ్యర్ 79 పరుగులతో భారత్ స్కోర్ ను ముందుకు నెట్టుకొచ్చారు. 250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు 205 పరుగులకే ఆల్ అవుట్ అయ్యి ఓటమిని మూటగట్టుకుంది. విలియంసన్ మాత్రమే 81 పరుగులు చేశారు.భారత్ బౌలర్ల దాటికి కివీస్ చేతులెత్తేసింది టీమిండియా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి అయిదు వికెట్లతో న్యూజిలాండ్ టీం ను చావు దెబ్బ తీశాడు. గ్రూప్ స్టేజ్ లో మూడు మ్యాచ్లను గెలిచి ఆరు పాయింట్లతో టీమిండియా టాపర్గా నిలిచింది. సెమిస్ లో టీమిండియా,ఆస్ట్రేలియాతో తలపడనుంది.భారత్ 249, న్యూజిలాండ్ 205.

## సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ పూజలు

**గిర్ సోమనాథ్, మార్చి 02(ప్రజాక్షేత్రం):**


ప్రధాని నరేంద్ర మోదీ(PM Modi) గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలోని సోమనాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా ఆదివారం సోమనాథ్ దివ్యక్షేత్రాన్ని సందర్శించి.. ప్రత్యేక పూజలు చేశారు. తొలుత జామ్‌నగర్ జిల్లాలోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రమైన వన్‌తారాను సందర్శించిన మోదీ.. ఆ తర్వాత 12 జ్యోతిర్లింగాల్లో మొదటి జ్యోతిర్లింగమైన సోమనాథుడి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు ఆచరించారు. అనంతరం పొరుగున ఉన్న జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యం హెడ్‌క్వార్టర్స్ సాసన్‌కు బయల్దేరి వెళ్లారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా కోట్లాది మంది దేశ ప్రజల భాగస్వామ్యంతో ముగిసినట్లు ప్రధాని ‘ఎక్స్’లో పేర్కొన్నారు. ఒక సేవకుడిగా.. మహా కుంభోత్సవం తర్వాత సోమనాథ్ ఆలయానికి వస్తానని అనుకున్నాననీ.. ఇందులో భాగంగానే సోమనాథుడిని దర్శించుకొని తన సంకల్పాన్ని నెరవేర్చుకున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం, శ్రేయస్సును ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు.

## మేనల్లుడిపై మళ్లీ వేటు

### జాతీయ సమన్వయకర్త పదవి నుంచి ఆకాశ్ ఆనంద్‌కు ఉద్వాసన

### బీఎస్పీ అధినేత్రి మాయవతి కీలక నిర్ణయం



**లక్నో, మార్చి 02(ప్రజాక్షేత్రం) :** బీఎస్పీ అధినేత్రి మాయావతి మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌పై మళ్లీ వేటు పడింది. బీఎస్పీ జాతీయ సమన్వయకర్త పదవి నుంచి మాయావతి తొలగించారు. ఏడాది వ్యవధిలో రెండోసారి ఆకాష్ ఆనంద్‌ను ఈ కీలక పదవి నుంచి పక్కనపెట్టారు. పార్టీలోని అన్ని పదవుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు. ఆనంద్ స్థానంలో ఇద్దరు జాతీయ సమన్వయకర్తలను నియమించారు. ఆకాష్ తండ్రి ఆనంద్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు రామ్‌జీ గౌతమ్‌లను నేషనల్ కోఆర్డినేటర్లుగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. లక్నోలో ఆదివారం మాయావతి అధ్యక్షతన బీఎస్పీ కీలక సమావేశం జరిగింది. దేశవ్యాప్తంగా పార్టీకి చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. గతంలో అధికారం చేపట్టిన ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర చోట్ల బీఎస్పీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ భేటీలో సమీక్షించారు. పలు కీలక నిర్ణయాలు తీసుకోగా, ఆకాష్ ఆనంద్‌పై వేటు కూడా ఆ జాబితాలో ఉంది. ఆకాష్ మామయ్య అశోక్ సిద్ధార్థ పార్టీలో వర్గాలను ప్రోత్సహిస్తున్నారని బీఎస్పీ వర్గాలు చెబుతున్నారు. ఆనంద్‌పై వేటు పడడానికి ఈ వ్యవహారమే కారణమని అంటున్నారు. కీలక పదవి నుంచి తొలగించడంతో ఆకాష్ ఆనంద్ రాజకీయ భవిష్యత్‌పై ఆసక్తి నెలకొంది. ఆనంద్ ప్రస్తుత వయసు 30 సంవత్సరాలు. ఢిల్లీ, నోయిడాలో చదువుకున్నాడు. యూకేలో ఎంబీఏ పూర్తి చేయడానికి ముందే బీఎస్పీ భవిష్యత్తు ఆశాకిరణంగా పార్టీ శ్రేణులు భావించాయి. దీంతో, తన రాజకీయ వారసుడిగా ఆకాష్ ఆనంద్ పేరు మాయావతి ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు తొలిసారి క్రియాశీల రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. బీఎస్పీ సోషల్ మీడియాను పటిష్టం చేయడంతో కీలక పాత్ర పోషించారు. 2023 చివరి నాటికి పార్టీ జాతీయ సమన్వయకర్తగా మాయావతి నియమించారు. అప్పటి నుంచి పార్టీలో నంబర్2వ స్థానంలో కొనసాగారు. అయితే, గత ఏడాది లోక్‌సభ ఎన్నికలక ముందు అతడికి ఇంకా ‘పరిపక్వత’ అవసరమనే కారణం చెప్పి పదవి నుంచి తొలగించారు. అతడి స్థానంలో ఆకాష్ తండ్రిని నియమించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఈ ఘోర పరాజయం తర్వాత జూన్‌లో తిరిగి ఆకాష్ ఆనంద్‌ను జాతీయ సమన్వయకర్తగా నియమించారు. మళ్లీ అంతలోనే తొలగింపు వేటు వేశారు.

## ఏపీలో 7 ఎయిర్ పోర్టులు.. తెలంగాణాలో మాముగనూరు రెండోది..

**తెలంగాణబ్యూరో, మార్చి 02(ప్రజాక్షేత్రం)**

తెలంగాణలో హైదరాబాద్ లో మాత్రమే విమానాశ్రయం ఉందని... మాముగనూర రెండోవది అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కవాడిగూడలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరం వరంగల్.. చరిత్రాత్మక నగరం ఓరుగల్లులో విమానాశ్రయం కావాలనే డిమాండ్ ఉంది.. అందుకే కేంద్రం మామునూరులో బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మించాలని నిర్ణయం తీసుకుంది.. గత ముఖ్యమంత్రి కేసీఆర్ తో కూడా గత కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా వచ్చి చర్చించారు.. దక్షిణ ఆసియా లోనే అతిపెద్ద విమానాశ్రయం మమునూరు ఎయిర్ పోర్ట్.. స్వాతంత్రం రాకముందు ఈ విమానాశ్రయం ఎంతో ఉపయోగపడింది.. కాకతీయుల చరిత్ర కలిగిన వరంగల్ లో నిర్మించడం హర్షణీయం..” అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీలో 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. తెలంగాణలో మామునూరు రెండో ఎయిర్ పోర్ట్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. “ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కట్టడాలు ఉన్నా రామప్పకు యునెస్కో గుర్తింపు లభించింది.. అయితే ఎయిర్ పోర్ట్ లేక ఆలస్యమైంది.. ఈ కాంపిటీషన్ లో ఎయిర్ పోర్ట్ లేనప్పుడు గుర్తింపు ఎందుకని ప్రశ్నించారు.. ప్రధాని మోడీ కలగజేసుకుని ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని హామీ ఇచ్చి యునెస్కో గుర్తింపు తెచ్చారు.. ఇప్పుడు ఎయిర్ పోర్ట్ కూడా వచ్చింది..” అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం

(మొదటి పేజీ తరువాయి )

సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభం లోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మందు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు మత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు.కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

## కేంద్రమంత్రి కూతురికి వేధింపులు

(మొదటి పేజీ తరువాయి )

తెలిసిందని వివరించారు. ‘‘కేంద్ర మంత్రిగా, ఎంపీగా కాకుండా న్యాయం కోరే ఒక తల్లిగా స్టేషన్‌కు వచ్చాను’’ అని ఖడ్సే ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యురాలిగా, కేంద్ర మంత్రిగా ఉన్న తన కుమార్తెకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సాధారణ మహిళలు దుస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌కు పోలీసులు 2 గంటలపాటు తమను కూర్చోబెట్టారని, అమ్మాయిల వ్యవహారం కావడంతో పునరాలోచన చేసుకోవాలంటూ పోలీసులు చెప్పారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిందిత యువకులు గతంలో పోలీసులపై కూడా దాడి చేసిన సందర్భాలున్నాయని, పోకిరీల చేష్టలు ఎలా ఉన్నాయో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చని రక్ష ఖడ్సే వాపోయారు. నిందితులకు రాజకీయ నేతల అండ ఉందని ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు.

**ఘటనపై సీఎం ఫడ్నవీస్**

బాలికలకు వేధింపుల ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. నిందితులను విడిచిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. ఒక పార్టీకి చెందినవారు ఇలా చేశారని, ఇది చవకబారు చర్య అని ఆయన మండిపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేశారని, కొందర్ని అదుపులోకి తీసుకున్నారని వెల్లడించారు. ఈ తరహా వేధింపులు నేరమని, నిందితులను క్షమించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ముక్తైనగర్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్



కుషానత్ పింగ్డే మాట్లాడుతూ, ఏడుగురు నిందితుల్లో ఒకర్ని అరెస్ట్ చేశామని వెల్లడించారు. మిగతావారి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు. నిందిత యువకులు బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించారని, భద్రతా సిబ్బంది జోక్యం చేసుకున్నప్పటికీ, వారితో కూడా గొడవ పడ్డారని వివరించారు. ఈ వ్యవహారంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని, వేధింపుల సెక్షన్లు, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు కుషానత్ వివరించారు. నిందిత యువకులు బాలికల వీడియోలు కూడా చిత్రీకరించడంతో ఐటీ చట్టంలోని సెక్షన్లు కూడా జోడించామని వివరించారు. కాగా, నిందితుల్లో నేరచరితులు ఉన్నారని, శివసేన (షిండే వర్గం) పార్టీ ఎమ్మెల్యే చంద్రకాంత్ పాటిల్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ, మహాయుతి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని మండిపడింది.

## వీహెచ్ తీరుపై ఏఐసీసీ ఆగ్రహం.. స్పందించిన హనుమంతరావు..

### వీహెచ్ ఇంట్లో కాపు నేతల సమావేశం

### ఆగ్రహం వ్యక్తం చేసిన ఏఐసీసీ

### స్పందించిన వీహెచ్‌హనుమంతరావు

### సమావేశంపై క్లారిటీ ఇచ్చిన వీహెచ్



**తెలంగాణబ్యూరో, మార్చి 02(ప్రజాక్షేత్రం)** కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు ఇంట్లో కాపు నేతల సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఈ సమావేశానికి కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కూడా హాజరైనట్లు తెలిసింది. ప్రతిపక్ష పార్టీలను పిలవడమేంటని మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందించారు. “ఒకరిద్దరికి కోపం రావచ్చు. నిన్న మీటింగ్ లో సీఎం నీ.. ప్రభుత్వాన్ని ఎవరు తిట్టలేదు. జనాభా లెక్క కొంచెం తక్కువ ఉందని అన్నారు. దాని మీద సీఎం తోనే మాట్లాడుతాం. సీఎం తో మాట్లాడిన తర్వాత మున్నూరు కాపు సభ తేదీ ఖరారు చేస్తాం.” అని వీహెచ్ హనుమంతరావు స్పష్టం చేశారు.

కాగా.. ఈ సమావేశం విషయంపై AICC (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) సీరియస్ అయింది. కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఈ భేటీపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలను పిలిచి, ప్రభుత్వాన్ని విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. బీసీ కుల గణన చేసిన ప్రభుత్వాన్ని అభినందించాల్సిన పరిస్థితిలో, విమర్శించడం కరెక్ట్ కాదని ఆమె అన్నారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ పార్టీ లీడ్ చేయాల్సిన సమావేశానికి ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలను పిలిపించడం ఏంటని మీనాక్షి నటరాజన్ ప్రశ్నించారు. ఈ ఘటనతో మున్నూరు కాపు నేతల అసంతృప్తి, కాంగ్రెస్ లో అసహనం స్పష్టంగా కనిపించింది. ఈ సమావేశం తర్వాత ఏఐసీసీ స్పందన ఇప్పుడు స్థానిక కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన కలిగించింది. పార్టీ పట్ల నిబద్ధత ఉన్న నేతలు మాత్రమే ముందుకు రావాలని, పార్టీ నియమాలను పాటించవలసిన అవసరం ఉందని అధిష్ఠానం సందేశం పంపినట్లుగా తెలుస్తోంది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి



(మొదటి పేజీ తరువాయి )

రెస్క్యూ అవుతున్న విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ ను ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆయన వెంట ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నారు. మరికొద్ది సేపట్లో సీఎం మీడియాతో మాట్లాడనున్నారు. కాగా.. నీటి ఊట.. టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్‌కి తీవ్ర ఆటంకంగా మారింది. నీరు నిరంతరాయంగా వస్తోంది. నీరు ఎక్కడి నుంచి వస్తుందో జియోలాజికల్ సర్వే టీమ్ అన్వేషిస్తోంది. టన్నెల్ పైభాగంలో ఉన్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని తిర్మలాపూర్ సమీప ప్రాంతం లేదా మల్లెల తీర్థం నుంచి పెద్ద ప్రవాహం పారుతున్నట్లు అధికారులు గుర్తించారు. అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలో జియోలాజికల్ టీమ్ సర్వే నిర్వహించాయి. మల్లెల తీర్థం నుంచి కృష్ణా నది వైపు ప్రవాహం సాగుతోంది. ప్రస్తుతం ప్రమాద స్థలం పైభాగం 450 మీటర్ల లోతులో కుర్తి పెంట టేకుల సర్వ ప్రదేశంలో పొరలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పొరలు అమ్రాబాద్ మండలం మన్ననూర్ అటవీ క్షేత్ర పరిధిలోని తాటి గుండాల పరిసర ప్రాంతాలలోని ఉసురు వాగు, మల్లె వాగు, మల్లెల తీర్థం ప్రాంతాల నుంచి కృష్ణ నది వైపు పారుతున్నట్లు అంచనా వేశారు. పై వాగుల ప్రవాహం వల్లే ప్రస్తుతం ఎస్ఎల్బీసీ సొరంగం వైపు పెద్ద మొత్తంలో నీటి ధారలు వస్తున్నట్లు అధికారులు అంచనాకు వచ్చారు.

## రెండున్నరేళ్లలో మామునూరు ఎయిర్ పోర్టు పూర్తి చేస్తాం



**హైదరాబాద్, మార్చి 02(ప్రజాక్షేత్రం) :**

రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించకపోవడం వల్లే మామునూరు విమానాశ్రయం ఏర్పాటు ఆలస్యమైందని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కేంద్రం ఒత్తిడి వల్ల భూ కేటాయింపులు జరగడంతో ఎనిమిది నెలల్లోనే క్లియరెన్స్ ఇచ్చామని రామ్మోహన్ నాయుడు వివరించారు. హైదరాబాద్ కవాడీగూడలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ‘‘మామునూరు ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ. ఈ విమానాశ్రయం గతంలో ఆసియాలోనే అతి పెద్ద ఎయిర్‌పోర్టుగా ఉండేది. 1981 వరకు ఇక్కడి నుంచి రాకపోకలు కొనసాగేవి. క్రమేపీ హైదరాబాద్ అభివృద్ధి చెందడంతో ఎయిర్ పోర్ట్ హైదారాబాద్‌కు షిఫ్ట్ అయ్యింది. అయినప్పటికీ అక్కడి ప్రజలు అనేక పోరాటాలు చేశారు.

నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైంది. పదేళ్లలో దేశంలోని ఎయిర్‌పోర్టుల సంఖ్య 79 నుంచి 150కి పెరిగింది. చిన్న చిన్న నగరాల్లోనూ ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశాం. వరంగల్ వంటి నగరంలో ఎయిర్‌పోర్టు విషయంలో అడుగులు ముందుకుపడలేదు. తెలుగు ప్రజల మంత్రిగా పని చేయాలని చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ఏపీ కోసం ఎలా పని చేస్తావో.. అదే చిత్తశుద్ధితో తెలంగాణ కోసం కూడా పని చేయాలని సూచించారు.


తెలంగాణలోనూ ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు. మామునూరు ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ విషయంలో కొన్ని సమస్యలు వచ్చాయి. ఎయిర్‌పోర్టుకు 2800 మీటర్ల రన్‌వే అవసరం. 280 ఎకరాలు అదనంగా భూసేకరణ అవసరమని కేంద్రం నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. గత ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేనందువల్లే ఆలస్యమైంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయి. భూసేకరణ పూర్తయిన రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎన్‌వోసీ తీసుకొని క్లియరెన్స్ ఇచ్చాం. భద్రాద్రి ఎయిర్‌పోర్టు విషయంలో గతంలో ఒక స్థలాన్ని ప్రతిపాదించారు. గతంలో సూచించిన స్థలం ఫీజిబులిటీగా లేదు...మరో స్థలం ప్రతిపాదించారు. భద్రాద్రి విషయంలో కొత్త స్థలంపై ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం’’ అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# వలిగొండ శివాలయ అభివృద్ధికి సహకరించాలి:దేవాలయ కమిటీ



**వలిగొండ,మార్చి 02(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణంలో గుట్టపై ఉన్న శివాలయం అభివృద్ధికి భక్తులందరూ సహకరించాలని దేవాలయ కమిటీ కోరారు. శివలింగం బ్రహ్మ సూత్రం కలిగిన అరుణాచల శివలింగం భక్తులకు దర్శనమిస్తుందని అన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.యాగశాల,ఫెన్సింగ్, ఐరన్ డోర్,గుండంలోకి మోటారు,తదితర అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.

## వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం,మార్చి 02(ప్రజాక్షేత్రం):**ప్రముఖ విద్యావేత్త మల్క కొమరయ్యపల్లవిల కుమారుడు యశస్వి పెళ్లి అనిరుధ్‌గాయిత్రిల చిన్న కూతురు ప్రకృతితో ఆదివారం హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య, రమేష్,అనుచరుడు వివేక్ పటేల్ లతో కలిసి నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు కొమరయ్యపల్లవి, అనిరుధ్‌గాయిత్రి,వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పదవి విరమణ

**వీడ్కోలు సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**ఖమ్మం,మార్చి 02 (ప్రజాక్షేత్రం) :** ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్ నందు సత్తుపల్లి సదాశివునిపేట గ్రామంలో పశువైద్యశాలలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని రాయల నాగేశ్వరరావు అన్నారు.వెంకటేశ్వర్లు విధులపరంగా పనిచేసి పలువురి మన్ననలు పొందారాన్నారు.వివిధ గ్రామాలలో పశువైద్యసేవాలు అందించి రైతుల మనసులో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.పదవి విరమణ అనంతరం వారి జీవిత కాలంలో వారి ఆయురారోగ్యం పట్ల శేష జీవితం గడిపేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు.అనంతరం తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, అతని సతీమణి భవానీ ను శాలువా పూలమాలలతో సత్కరించారు.

## హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా చలివేంద్రం ప్రారంభం



**ఖమ్మం,మార్చి 02(ప్రజాక్షేత్రం):**ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దడల రఘు,చింతల వెంకన్న, అందెల సాయి,పత్తికొండ శ్రీను, ఆవుల ఉపేందర్,మంగ, చైతన్య,సాయి,ధనలక్ష్మి, రఘుపతీ,సైదన్న రావు,ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**రాజేంద్రనగర్,మార్చి 02(ప్రజాక్షేత్రం ):**మహేశ్వరం నియోజకవర్గంలో ఆదివారం నాడు పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేవెళ్ల మాజీ పార్లమెంట్ మెంబర్ గడ్డం రంజిత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు &టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ మండల జనరల్ బాడీ కార్యక్రమం నిర్వహణ

## ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్



**కేటిదొడ్డి,మార్చి 02(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు అనుబంధ రిజిస్టర్ నెంబర్ 106 జోగులాంబ గద్వాల జిల్లా కేటు దొడ్డి మండలం జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అలాగే పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ ల్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ కు నెలలు దాటుతున్న జీతాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు కొన్ని గ్రామాలలో చెక్కులు కొట్టిన అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఒక్కరులకు కొత్త సంవత్సరం నుంచి ప్రతినెల 5వ తారీఖు లోగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం గాలికి వదిలేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్ల పట్ల నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారు. జిల్లా సహాయ కార్యదర్శి కొండపురం నరసింహులు కేటి దొడ్డి మండలం చిన్నచిన్న గ్రామపంచాయతీలలో దాదాపుగా రెండు నుంచి మూడు నెలలు దాకా జీతాలు రాక వర్కర్స్ ఎంతో ఇబ్బంది పడుతున్నారు.తక్షణమే వర్కర్స్ వేతనాలను విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు

అలాగే కేటి దొడ్డి మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

మండల అధ్యక్షుడిగా కేటి దోడీ వీరన్న మండల ఉపాధ్యక్షులు ఉమిత్యాల తండా రాము నాయక్ మండల ప్రధాన కార్యదర్శి పాత పాలెం నరేష్ మండల సహాయ కార్యదర్శి మైల్లగడ్డ నల్ల స్వామి మండల కోశాధికారిగా కూచినర్ల రంగస్వామి,ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులుగా చింతలకుంట బుజ్జమ్మ,రాజు, నర్సింలు,ఇరికిచేడు నరసింహులు,కేటుదొడ్డి జయన్న,గంగనపల్లి బాలు నాయక్ గువ్వల దీన్నే తాండ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తెలంగాణ మిలియన్ మార్చ్ యాదిలో కరపత్రం అవి



**వలిగొండ,మార్చి 02(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ,సీమాంధ్ర దోపిడి పాలనపై తిరుగుబాటు జెండా ఎత్తి,తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోలీసుల బూట్లు చప్పులతో తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని, గర్జించి రాష్ట్రాన్ని సాధించిన మిలియన్ మార్చ్ 10న,యాది రోజును గుర్తుచేస్తూ,టి యు జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈ నెల 10న ట్యాంక్ బండ్ నుండి, అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ జయప్రదం చేద్దామని,తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ,జేఏసీ వలిగొండ మండల కమిటీ అధ్యక్షులు గాజుల యాదగిరి ,అధ్యక్షతన మండల కేంద్రంలో,టి యు జేఏసీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్,జాయింట్ కార్యదర్శి మంటి రమేష్,మహిళా కమిటీ అధ్యక్షురాలు పిట్టల విజయలక్ష్మి,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ,మండల ఉపాధ్యక్షులు మొగిలిపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



**ఖమ్మం,మార్చి 02(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 వ తేది నుండి 18 వ తేది వరకు సూర్యాపేట జిల్లా,కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ మరియు కోదాడ శాఖ లను అభినందించారు.ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య,రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య,సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా రాచమల్ల వర్ధన్



**రాజేంద్రనగర్,మార్చి 02(పజాక్షేత్రం):** ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా ఆదివారం నాడు శంషాబాద్ కి చెందిన వర్ధన్ రాచమల్ల ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గా నియామకం చేశారు.పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీ ఎల్లవేళలో తోడుండి వాళ్ళని ప్రోత్సహిస్తూ వాళ్లకు గుర్తింపునిస్తుందన్నారు.దళిత కుటుంబానికి చెందిన వర్ధన్ రాచమల్లని రాష్ట్ర ప్రభుత్వం, నేషనల్ ఎన్ ఎస్ యు ఐ గుర్తించి పోస్ట్ అప్పజెప్పారు. ఈ సందర్భంగా రాచమల్ల వర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా పోరాడుతానని తెలిపారు.

## యర్రవరంలో సాయిబాబా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ ప్రోత్సాహంతో గుడి నిర్మాణం



**ఏలేశ్వరం,మార్చి 02 (ప్రజాక్షేత్రం):**కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఏలేరు నది ఒడ్డున శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ సమీపంలో సాయిబాబా నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మాజీ సర్పంచ్ నీరుకొండ సత్యనారాయణ,ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి,దంపతుల ప్రోత్సాహంతో గ్రామస్తుల చొరవతో ఈ నూతన షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణానికి పులివాసు,ఇందిరాజ్యోతి, దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో వేద పండితులు జరిపించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,పలువురు గ్రామ పెద్దలు నేతలు హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో చేతులు కలిపారు.గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో శిరిడి సాయినాధుని జపిస్తూ శంకుస్థాపనలో నవ ధాన్యాలతో పూజలు చేపట్టారు.ఇప్పటికే ఈ నూతన ఆలయంలో ప్రతిష్టించే సాయిబాబా పాలరాతి విగ్రహం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ఆలయ నిర్మాణం త్వరితగతిన నిర్మించే విధంగా పనిచేస్తానని అలా జరగాలని ప్రతి ఒక్కరూ భావాన్ని కోరుకోవాలని ఈ సందర్భంగా నీరుకొండ సత్యనారాయణ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీశెట్టి అప్పల రాజు,బొడ్డు కృష్ణ, కేలంగి వీరబాబు,దాసరి భద్రరావు,బండారు నానాజీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## జర్నలిస్టు రఘు మృతి బాధాకరం


**కోదాడ, మార్చి 02 (ప్రజాక్షేత్రం):** ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ. చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి పాల్గొన్నారు.

## భీంగల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి





**భీంగల్,మార్చి 02 (ప్రజాక్షేత్రం):**భీంగల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు.ఆదివారం పట్టణంలోని రెండో వార్డ్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ లో మురికి కాలువలను శుభ్రం చేసి,కాలువల్లో నుండి తీసిన చెత్త ను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు.మార్చి 1 నుండి పట్టణం లో అన్ని వార్డ్ లలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను 18 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఎంత చేసినప్పటికి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పనిలో ప్రజలు కూడ భాగస్వామ్యములు కావాలని అన్నారు.తడి,పొడి చెత్తను వేరు చేయడం ,ఇంట్లో పోగు చేసిన చెత్తను మున్సిపల్ చెత్త తీసుకెళ్లే వాహనాల్లోనే వేయడం అలవాటు చేసుకోవాలని కోరారు.ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ప్రజలు, మున్సిపల్ భాగస్వామ్యంతో పట్టణం సుందరీకరణ దిశగా పయనించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ సున్నపు ఓంకార్, వార్డ్ అధికారి కొత్వల నవీన్,వర్క్ ఇన్స్పెక్టర్ పల్లికొండ శ్రీధర్,జవాన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



**నల్గొండ టౌన్, మార్చి 02 (ప్రజాక్షేత్రం):** వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్న పాటి అవాంఛనీయ ఘటన జరగకుండా దాదాపు 530 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ఆర్జాలబావి లోని గోదాంలో ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభం కానుంది. 25 టేబుళ్లలో ఒక్కో టేబుల్ పై వెయ్యి ఓట్లను లెక్కిస్తారు. ప్రతి టేబుల్ వద్ద పోటీలో ఉన్న 19 మంది అభ్యర్థులు చూసుకునేలా 19 గడీలు కలిగిన ర్యాక్ ను ఏర్పాటు చేస్తారు. ఒకవేళ ఓటు చెయ్యకపోతే దాన్ని ఏజెంట్లు అందరికీ చూపి పక్కన పెడతారు. అలా మొదటి రౌండ్ కౌంటింగ్ మధ్యాహ్నం మూడు గంటల వరకు పూర్తయ్యే అవకాశం ఉంది.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు



**పెద్దపల్లి, మార్చి 02 (ప్రజాక్షేత్రం ):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శ్రీపాద రావు 88 వ జయంతిని పురస్కరించుకొని జెండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఆయన జయంతిని చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్‌మాట్లాడుతూ..ఆయన అజాతశత్రువుగా పేరు పొందిన మహనీయుడని అతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్పీకర్ గా పనిచేసిన ఘనత ఆయనకు దక్కుతుందని మంచి పరిపాలకుడిగా ఉత్తమ నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు పొందిన గొప్ప నాయకుడని తెలంగాణకు గొప్ప పేరుని తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందని కొనియాడారు. అదేవిధంగా అతని తనయుడు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిగా,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తండ్రికి తగ్గ తనయుడిగా మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన నాయకుడిగా ఇటీవల కాలంలో దావుస్ పర్యటనకు వెళ్లి 150000 ఒక లక్ష 50 వేల పైగా పెట్టుబడులను తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 11న చేవెళ్లకు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ రాక

## ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి

**షాబాద్ మార్చి 02(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఆదివారం రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘల అత్యవసర నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేటి, మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టీస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు. వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించ లేదని అన్నారు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు. గ్రూప్ 1 లో ఉన్న మన్నె, పంబాల కులాలను గ్రూప్ 3 లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని అన్నారు. అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12% రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు.కానీ మాల కులానికి లాభం చేకూర్చడం



కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను, హేతుబద్ధతను పాటించలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని తెలియజేస్తున్నాం అదే విదంగా ఈ నెల 11న చేవెళ్ల లో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహా ప్రదర్శనను విజయవంతం చేయాలనీ విజ్ఞాప్తి చేస్తున్నాం ఈకార్యక్రమంలో ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా వార్కింగ్ ప్రసిడెంట్ క్యాసారం శంకర్ రావు మాదిగ ఎమ్మార్పిస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కడిగాళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పిస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, ఏం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు కొత్తూరు రమేష్ మాదిగ ముక్కు విశ్వం మాదిగ , చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరేంట ప్రవీణ్ మాదిగ, తలకొండపల్లి మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ, అమంగల్ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ, శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, మొయినాబాద్ మండల అధ్యక్షులు మహేందర్ మాదిగ, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు నాగభూషన్ మాదిగ, సుదర్శన్ మాదిగ, షాబాద్ మండల్ అధికారప్రదినిధి మల్కి ప్రవీణ్ మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ, వినోద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితులతో సీఎం రేవంత్ రెడ్డి



**మహబూబ్ నగర్ మార్చి 02(ప్రజాక్షేత్రం):** జీవితంలో ఎన్నెన్నో బంధాలు.. అనుబంధాలు.. కానీ స్నేహ బంధానికి.. ప్రత్యేకించి చిన్ననాటి స్నేహ బంధాలు.. ప్రతి ఒక్కరి జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకాలు.... సాధారణ జీవితాలు గడుపుతున్న వారికైనా.. ముఖ్యమంత్రులకైనా.. ప్రధాన మంత్రులు అయిన.. ఆ స్నేహపు సంతకాలు కడదాక నిలుస్తాయి..ఆ స్నేహ బంధాలకు ఎవరు మినహాయింపు కాదు.. ఈ వ్యాఖ్యానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు మినహాయింపు కాదు అని నిరూపించారు. ఆదివారం తనకు అప్పట్లో చదువు చెప్పిన గురువులు.. పాఠశాల , కళాశాల పూర్వ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయాలని పర్యటనకు ముందే ముఖ్యమంత్రి సమాచారం పంపడంతో.. ఎమ్మెల్యే మెగా రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందుకు ఏర్పాట్లు పూర్తి చేయించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు ముగించుకున్న అనంతరం నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు చిన్ననాడు చదువులు చెప్పిన గురువులు, మిత్రులను కలిసేందుకు క్యాంపు కార్యాలయానికి వచ్చారు. తాము అలనాడు చదువు చెప్పిన శిష్యుడు.. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి.. తమను కలవడానికి రావడం పట్ల గురువులు ఆనందంగాను.. రేవంత్ రెడ్డి మిత్రులు అందరూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ... స్వాగతాలు పలికారు. గురువుల ఆశీర్వాదాలు తీసుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరినీ ఆత్మీయంగా పలకరించి కరచాలనం చేశారు. తమ గురువులను ప్రత్యేకంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. అనంతరం తన చిన్ననాటి మిత్రులతో గడిపిన రోజులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుకు తెచ్చుకున్నారు. తరువాత తమ తమ స్నేహితులతో కలిసి.. ఆనందంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, రాజేష్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమాజమంతా తీన్మార్ మల్లన్న వెంబడే




**మహబూబ్ నగర్ మార్చి 02(ప్రజాక్షేత్రం):** బీసీ సమాజమంతా తీన్మార్ మల్లన్న వెంబడే ఉంటుందని బీసీ జాక్ సమన్వయ కర్త వట్టే జానయ్య అన్నారు. ఆదివారం స్థానిక టిఎన్జీఓల సంఘ భవనంలో జరిగిన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలకు రావాల్సిన వాటా కొరకు ఆత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ.. 2028 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని సీట్లలో బీసీ అభ్యర్థులే గెలుస్తారని జోస్యం చెప్పారు. సూర్యపేట బీసీ నాయకుడు అర్జున్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓదెలు యాదయ్య మాట్లాడుతూ..ఈ నెల 9 న స్థానిక క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే రాజకీయ సదస్సు కు తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా పాల్గొంటారని, పార్టీలకతీతంగా బీసీ లు అందరూ చైతన్యంతో విచ్చేసి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్,తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్ ,బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు మైత్రి,యాదయ్య,మహేందర్,శేఖరాచారి,సత్యం,ఎం.ప్రభాకర్,మేధావులు,తదితర కుల సంఘాలు భారీగా పాల్గొన్నారు.

## పేరుకే గ్రేటర్ విశాఖ...!



### స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి స్థానం ఎలా వస్తుంది...!
### పనిముట్లు పరికరాలు లేకుండా పని ఎలా చేస్తాము...!
### జీవీఎంసీ పారిశుద్ధ శ్రామికులు ఆందోళన...!

**విశాఖపట్నం,మార్చి 02 (ప్రజాక్షేత్రం):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి వార్డులో పనిముట్లు లేకుండా పరికరాలు లేకుండా పనులు చేయమంటే ఎలా చేస్తాం మేము ఉదయం 6 గంటల నుండి సానిటరీ ఇన్స్పెక్టర్ గాని జోనల్ కమిషనర్ కానీ పనిచేయమంటే మేము ఎలా చేస్తాము.రోడ్లు ఉడ్చుడానికి చీపుర్లు లేవు చెత్త ఎత్తడానికి తోపుడుబల్లు లేవు కానీ అధికారులు మాత్రం పరికరాలు ఉన్న లేకపోయినా పని మాత్రం జరగాలి అని మమ్మల్ని నిలదీస్తున్నారు. మేము ఏ విధంగా పనిచేయాలని అడిగితే మాకు దుర్భాషలాడుతున్నారు. జోనల్ కమిషనర్ కి చెప్పిన పట్టించుకోవడం లేదు. సానిటరీ ఇన్స్పెక్టర్ చెప్పిన పట్టించుకోవడం లేదు ఇలా అయితే మేము పనులు చేయడం చాలా కష్టంగా ఉంది. అలాగే గెడ్డలను త్రవ్వడానికి కనీసం గడ్డపారలు కూడా లేవు ఇంత దారుణమైన స్థితిలో జీవీఎంసీ ఉంది చెత్తను చెత్త బుట్టలతో మోయాల్సి వస్తుంది.దయచేసి జివిఎంసి అధికారులు మాకు పనిముట్లు ఏర్పాటు చేసేటట్టు చొరవ తీసుకోవాలని పారిశుద్ధ శ్రామికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి రథోత్సవం

**గజ్వేల్, మార్చి 02 (ప్రజాక్షేత్రం):** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టపూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి స్వామి రథోత్సవం శివనామ స్మరణతో భజన పాటలతో గ్రామంలోని పురవీధుల చుట్టూ శోభాయాత్ర నిర్వహించి అనంతరం దేవాలయం వరకు కార్యక్రమం నిర్వహించారు. ఉమామేశ్వర ఊరేగింపు ప్రతిమలకు గ్రామ ప్రజలు ఇంటికో రాగి బిందెల నీళ్లతో గంగ స్థానం చేయించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గుండం పట్ల వెంకట నరసింహ శర్మ మాట్లాడుతూ సుమారు కాకతీయుల కాలంలో మన ఆలయాన్ని భక్తులతో నిర్మింప చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు ఏర్పాటు చేసినటువంటి స్వామివారికి సేవా కైంకర్యాల కోసం భూమిని ఇప్పించడం జరిగిందన్నారు. సుమారు మూడు ఎకరాల పైగా భూమి కొండపోచమ్మ ప్రాజెక్టు లో పోయిందని దానికి పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలయ భూమి పరిహారం అందజేస్తే శిథిలావస్థలో ఉన్న ఆలయం పునర్ నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కే మహేందర్ రెడ్డి, తాజా మాజీ గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ, ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు, కుమ్మరి లక్ష్మణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి.



### యువతతోనే మార్పు సాధ్యం
### దేశ భవిష్యత్తు యువత పైననే ఆధారపడి ఉంది.
### యువత రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగరాదు.
### చరిత్రను తిరగ రాసే శక్తి యువతకుంది.
### ఐక్యంగా పోరాడుదాం బిసి హక్కులను సాధించుకుందాం
### జాతీయ బిసి సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.

**పెద్దేముల్ మార్చ్ 3(ప్రజాక్షేత్రం):** యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దేముల్ మండలం యువజన సంఘం అధ్యక్షులు బంగారు నవీన్ ఆధ్వర్యంలో బిసి యువజన కార్యవర్గ సమావేశం గొట్లపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ..యువకులు రాజకీయ పార్టీ నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజవర్గ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. యువత సమ సమాజ నిర్మాణం కోసం ముందుకు రావాలని అన్నారు. ముఖ్యంగా బీసీ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనాలని దేశంలో మార్పు తీసుకురావాలని పేర్కొన్నారు. బీసీలు సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగం అన్ని రంగాలను వెనుకబడిపోయిందని అభిమానించారు. బీసీ సామాజిక వర్గం ఐకమత్యంతో కలిసికట్టుగా పోరాడి బీసీల హక్కులను సాధించే దిశగా మన పోరాటం కొనసాగించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ క్రమంలో మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలోని యువకులు మండల బీసీ సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్ కు అండగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, మంబాపూర్ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మంబాపూర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, బహుజన యువ విద్యావేత్త అరుణ్ రాజ్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్ ,మల్లన్న నారాయణ,చంద్రప్ప, గోరే పటేల్ ,రఫీక్ ,రామ్ రెడ్డి ఇస్మాయిల్ ,కురువ శ్రీశైలం తలారి గోరెప్ప, చిన్న నరసప్ప,ఇర్ఫాన్, వెంకటేష్ మొగులప్ప, జనార్ధన్ ,బాలరాజ్, తలారి వెంకటేష్ అంజి, రాములు, లక్ష్మప్ప, శీను, సాయిలు ఫయాజ్ ,రియాజ్ ,ఆసిఫ్, చంద్రమ్మ నరసమ్మ, గంగమ్మ, బసమ్మ,చంద్రమ్మ, విజయ, తలారి మనీలా,మారుతమ్మ, పద్మమ్మ ,వెంకటమ్మ, సరోజన, పీరంబీ ,రోషన్నీ ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన అనుచరుడి పాడె మోసిన మంత్రి తుమ్మల

**తెలంగాణ బ్యూరో, మార్చ్ 3(ప్రజాక్షేత్రం):** తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు గాదె సత్యం అనారోగ్యంతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో అతడి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని పాడె మోశారు. వైకుంఠధామం వరకు మంత్రితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు వెళ్లారు. మృతుడి కుటుంబానికి మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసిన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్

**అనకాపల్లి,మార్చి 02(ప్రజాక్షేత్రం):** మార్చి 1వ తేదీ శనివారం రాత్రి నెలవంక కనిపించడంతో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సి.ఎం రమేష్ గారు మాట్లాడుతూ పవిత్ర ఆరాధనలకు,ధార్మిక చింతనకు,దైవ భక్తికి, క్రమశిక్షణకు,దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదరీ, సోదరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని కొనియాడారు.పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి అని సర్వమతాల సారాంశం ఒక్కటేనని,ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్థనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలని సుంచించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నా ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పొంచి ఉన్న ప్రమాదం

### తాండూర్ హైదరాబాద్ ప్రధాన రహదారికి పక్కనే ఎలాంటి కంచ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్.
### భయాందోళనలో పశువుల కాపరులు వాహన దారులు.
### కంచెను ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్.



**పెద్దేముల్ మార్చి 3 (ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో గల తాండూర్హైదరాబాద్ ప్రధాన రహదారికి పక్కనే, ఎలాంటి కంచ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చారు. దీంతో అటు పక్క వెళ్లే పశువుల కాపరులు.. వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అనుకోకుండా పశువులు, మనుషులు అటు పక్క నుండి వెళితే గనక విద్యుత్ షాక్ కు గురి అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అటు పక్క నుండి వెళ్లే వాహన దారులు సైతం ఏమరపాటు వాయించిన ప్రాణం నష్టం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని విస్మయం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి,బహిరంగ స్థలంలో ఎలాంటి కంచ లేకుండా.. నేలకు గజం ఎత్తులో ఉన్న ప్రమాద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కవచం ఏర్పాటు చేసి ప్రజలు, పశువుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## అమలు కాని నేతల హామీలు

**కుత్బుల్లాపూర్, మార్చి 02 (ప్రజాక్షేత్రం):** జగద్గిరిగుట్ట ప్రజల దశాబ్దాల కల అయిన బస్ డిపో నిర్మించి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆకుల సతీష్ సీఎం ని కోరారు. పార్కింగ్ చేసే స్థలం లేక ఆర్టీసీ సిబ్బంది, ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం డిపో నిర్మిస్తామని చెప్పి మాయ మాటలు చెప్పిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుని డిపో, బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా అవసరాల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. హైదరబాద్ కి నలుమూలల నుంచి ప్రజలు వచ్చి ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నారు. నిత్యం వందలాదిమంది తమ రాకపోకలు సాగిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా ఇక్కడి ప్రజల రవాణా సమస్య తీర్చడంలేదు. బస్ డిపో, బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు, ఆర్టీసీ అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదన్నారు. చాలి చాలని బస్టాండ్ తో వచ్చిపోయే బస్సులు, ఆటోలు రోడ్డుపైనే నిలుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఇక్కడినుంచి కొల్లాపూర్, వనపర్తి, వరంగల్, జనగాం, హన్మకొండ, కర్నూలు తదితర ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య చాలా ఎక్కువ. తగిన సౌకర్యాలు లేక హోటల్లో, బట్టల షాపుల దుకాణాల్లో బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు.



**ఏళ్లుగా ఇబ్బందులు తప్పడం లేదు**

బస్ డిపో లేక బస్సులను ఎక్కడ ఆపాలో తెలియక ఆర్టీసీ సిబ్బంది రోడ్లపైనే ఆపాల్సివస్తుందని, విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న మహా నగరంలో నేటికీ ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం, వానాకాలం వచ్చిందంటే ఎక్కడ నిలబడాలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు ఎన్నికలు పూర్తి అయ్యాక గుర్తుకుండవా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి బస్ డిపో, బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్,ఇందిర ప్రియదర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

దేశంలో ఏ కర్మాగారం చూసిన ఐ ఎన్ టి సి యూనియన్ నే కార్మిక పక్షాన నిలబడు తుంది జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుకొండ రామచంద్రరావు

కార్మికుల సంక్షేమానికి ఐఎన్టియుసి కట్టుబడి ఉంది పైలా శ్రీరామ్ మూర్తి

పబ్లిక్ సెక్టార్లన్నీ ప్రైవేట్ సెక్టార్లైతే ఉద్యోగికి ఉద్యోగ భద్రత కోల్పోతాడు

సీనియర్ నాయకులు శ్యామల్



**గాజువాక,మార్చి 02(ప్రజాక్షేత్రం):**మల్కాపురం ఓ సమావేశ మందిరంలో ఆదివారం హిందుస్థాన్ షిప్ యార్డ్ ఐఎన్టియుసి గుర్తింపు పొందిన యూనియన్ మరియు ఇందిరా ప్రియదర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు పుండి మల్లేశ్వరరావు, సూర్యచంద్రరావు,తాతబాబు, సిహెచ్ బోసు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి నీరుకొండ రామచంద్రరావు ప్రధాన కార్యదర్శి పైల శ్రీరామమూర్తి హాజరయ్యారు ముందుగా నాయకులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సమావేశానికి సభాఅధ్యక్షత పార్టీ ప్రధాన కార్యదర్శి కెఎంజి గణేష్ వహించారు.అనంతరం 2022 నుంచి ఇప్పటివరకు కార్మిక సంక్షేమానికి తాము ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని సేవలు చేశామో కార్మికులకు తెలియపరిచారు యూనియన్ కార్యవర్గంలో ఒక్కొక్క నాయకులు అనంతరం ముఖ్య అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ దేశంలో ఐఎన్టియుసికి ఉన్న బలం మరియు ట్రేడ్ యూనియన్ కి లేదని కార్మికుల యొక్క విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని ఎప్పుడో గెలుచుకుందని ఆయన అన్నారు.ఏ కర్మాగారం చూసిన ఐఎన్టియుసి యూనియన్ ముందుండి కార్మికుల సంక్షేమానికి పోరాడుతుందని ఆయన తెలిపారు. హిందుస్థాన్ షిప్ యార్డ్ లో శ్రీరామ్ మూర్తి సేవలు కార్మికులకి నైతిక భరోసా కల్పిస్తుందని ఎల్ సీరియల్ ఉద్యోగులకు కూడా మరింత ఉద్యోగ భద్రత కల్పించేందుకు ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తూనే ఉందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగి పదవి విరమణ పొందిన అనంతరం వాళ్లకి వెండితో మెమొంటో ఇచ్చి సత్కరించే సంస్కరణ ఉందని వాళ్లతో సమానంగా ఎల్ సీరియల్ ఉద్యోగి కూడా యాజమాన్యంతో మాట్లాడి వెండి మెమొంటోతో వాళ్ళని గౌరవిస్తూ పదవి విరమణ కార్యక్రమంలో సాగు నంపుతున్నామని ఆ ఒక్క ఘనత ఐఎన్టియుసి యూనియన్ వలనే మాత్రమే సాధ్యపడిందని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ కర్మాగారం పరిస్థితి అగోమ్య గోచరంగా ఉందని కేంద్ర ప్రభుత్వం నాడి చూస్తూ ఉంటే పబ్లిక్ సెక్టార్లన్నీ ప్రవేట్ సెక్టార్లుగా మారుస్తున్నారని కార్మిక వర్గం అంతా ఏకమై దీనిపై పోరాడితే గాని సాధారణ పరిస్థితులు ఏర్పడమని ఆయన అన్నారు. ఇప్పుడు పాలిస్తున్న పాలకులకు ఒక్క కర్మాగారమైన శంకుస్థాపన చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో కర్మాగారాలు శంకుస్థాపనలకు మరియు ప్రభుత్వ సెక్టార్లుగా పురుడు పోసుకున్నాయని ఒక్క ఎన్డీఏ ప్రభుత్వంలో ఒక్క కర్మాగారం మైన ఏర్పడిందా అని అన్నారు. నేటి పాలకుల పాలసీలు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ కర్మాకారాలు ప్రైవేట్ సెక్టార్లుగా మారుతున్నాయని దీనివల్ల ఉద్యోగికి ఉద్యోగ భద్రత కోల్పోతున్నాడని వచ్చే ఈ పెను ప్రమాదానికి ప్రతి కార్మిక దిగ్గజం సమాధానమువ్వాలని ఆయన కార్మికులను చైతన్యం కల్పించారు.ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు పి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో గత 25 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నామని ఐఎన్టియుసి కార్మికుల పక్షానే నిరంతరం ఉంటూ వాళ్ళకి ఇచ్చిన మాటను తూచా పాటించడం ఒక్క ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ కు మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. పైల శ్రీరామ్ మూర్తి హిందూస్థాన్ షిప్ యార్డ్ లో కార్మికుల పక్షాన పక్షపాతగా వ్యవహరిస్తూ నిరంతరం వాళ్ళ సమస్యలను యాజమాన్యం వరకు చేరవేయడంలో మంచి నేర్పరని ఆయన కొనియాడారు. ఎల్ సీరియల్ ఉద్యోగుల కోసం హైదరాబాదులో ఆయన చేస్తున్న సేవలు కార్మికులకు తెలియపరిచారు. అవసరమైతే వకీల్ కి ఇచ్చే నగదును తన సొంత నిధులతో ఇస్తానని ముందు కార్మికులకు న్యాయం చేయమని అన్న ఒకే ఒక నాయకుడిని ఆయనే చూశానని ఆయన కితాబు ఇచ్చారు.మరో రెండు మూడు నెలల్లో రిటైర్ అయిపోతున్న సీనియర్ నాయకులు శ్యామల మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి ఐఎన్టీయూసీ లోనే వివిధ సేవలు అందించానని ఆయన అన్నారు. సభా వేదికగా ఆయన మాట్లాడుతూ కంటతడి పెట్టారు. నేటి కార్మికుల పాలసీ కర్మాకారాల విధివిధానాల చూసి ఆయన భయాందోళన చెందారు. రెండు మూడు నెలల్లో నేను రిటైర్ అయిపోతున్నాను కానీ రేపటి భవిష్యత్తుకి ప్రైవేట్ సెక్టర్లే తప్ప పబ్లిక్ సెక్టర్లు ఉండవని ఆయన అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిస్థి చూస్తూ ఉంటే అందులో పనిచేసే ఉద్యోగులకు మూడు నెలల నుంచి ...

## ఒకేసారి ఎస్ఐలుగా శిక్షణ పూర్తిచేసుకున్న బావబావమరుదులు



**రావికమతం,మార్చి 02(ప్రజాక్షేత్రం):** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం పి.పొన్నవోలు గ్రామానికి చెందిన బావ బావమరుదులు ఎస్ఐలుగా ఎంపికయ్యారు. సామాన్య రైతు కుటుంబానికి చెందిన పులఖండం నాని, కొరసాల దుర్గాప్రసాద్ లు వరుసకు బావ బావమరుదులు అవుతారు. వీరిద్దరూ అనంతపురంలో ఎస్ ఐ ఉద్యోగానికి నిర్వహించిన 52 వారాల శిక్షణ పూర్తి చేసుకున్నారు. శనివారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అనంతపురంలో పాస్డ్ అవుట్ ఎస్ ఐలకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు.ఒకేసారి ఎస్ఐలుగా శిక్షణ పూర్తి చేసుకుని వీరిద్దరూ ఆదివారం విశాఖ రేంజ్ డీఐజీకి రిపోర్టు చేశారు.ఒకేసారి ఎస్ఐలుగా ఇద్దరూ విధుల్లో చేరడంతో పి.పొన్నవోలు గ్రామస్థులు హర్షం వ్యక్తంచేసి వీరికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేసింగ్ మరియు ప్రమాదకర స్టంట్స్ చేస్తున్న 38 బైక్ లను సీజ్ చేసిన విశాఖ నగర పోలీసులు



**విశాఖపట్నం,మార్చి 02(ప్రజాక్షేత్రం):** విశాఖపట్నం నగరంలో కొంతమంది యువకులు తమ మోటార్ సైకిల్స్ పై బైక్ రేసింగ్ లకు పాల్పడుతూ,చిత్ర విచిత్రమైన విన్యాసాలు చేస్తూ,ప్రమాదకర స్టంట్స్ చేస్తూ పాదచారులకు మరియు ఇతర వాహనదారులకు చాలా భయాన్ని మరియు ఇబ్బందిని కలుగచేస్తూ వారి ప్రాణాలకు మరియు వ్యక్తిగత భద్రత కు హాని కలిగించే విధంగా డ్రైవింగ్ చేస్తున్నట్లు సమాచారం రావడంతో డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్., కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాలతో ఏసీపి జోన్ 01 ట్రాఫిక్ వారి పర్యవేక్షణలో,3 టౌన్ ద్వారకా మరియు నార్త్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, నగరంలో రైడ్స్ నిర్వహించి 38 మంది రేసర్స్ ను మరియు వారి యొక్క 38 మోటార్ సైకిల్ లను పట్టుకొని వారి బైక్ లను సీజ్ చేసి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగినది. ఈ విధంగా ఎవరైనా రేసింగ్లు మరియు ప్రమాదకర స్టంట్ లు చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## పుట్టపాక పద్మశాలి కుల బాంధవుల సమావేశం



**నారాయణపురం,మార్చి 02(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం పుట్టపాక పద్మశాలి కుల బాంధవుల సమావేశం మార్కండేశ్వర దేవాలయ ప్రాంగణంలో జరిగింది.ఈ సమావేశంలో పుట్టపాకలో ఉన్న మూడు పద్మశాలి కుల సంఘాలను రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకొనుటకు ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ యొక్క స్టీరింగ్ కమిటీలో సభ్యులుగా,చించు రంగారావు,గుండు గోవర్ధన్,కొలను అయోధ్య లీగల్ అడ్వైజర్,గజం గురునాథం,సామల వెంకటేశం మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ,బిట్రా శంకర్రావు, గజం అయోధ్య,గంజి కృష్ణయ్య,వీరిని స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ పద్మశాలి కులాబాంధవులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎలక్షన్ ద్వారా ఎన్నుకునే విధంగా ఎలక్షన్లు తయారుచేసి గ్రామ కుల బాంధవులందరికీ తెలియపరుస్తారు ఎలక్షన్ విధివిధానాలు మరియు తేదీ నిర్ణయం చేసి తెలియపరుస్తారు అని తెలిపారు.

## కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ వద్దిరాజు




**ఖమ్మం,మార్చి 02(ప్రజాక్షేత్రం):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ కరాటేలో అడుగుపెట్టి 50ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ కప్ 2025 పేరుతో ఆదివారం రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి.ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నరేందర్,గణేష్,సంపత్ కుమార్ తదితరులు ఎంపీ రవిచంద్ర,ప్రకాష్,సుమన్ లను గజమాల,శాలువాలతో సత్కరించారు.జ్ఞాపికలను అందజేశారు.కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన,విజేతలైన వారికి ఎంపీ వద్దిరాజు,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ప్రకాష్ లు బహుమతులు ప్రదానం చేశారు.

## భద్రాచలం సూర్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఆధునిక వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావాలి:సూర్య హాస్పిటల్



**పినపాక,మార్చి 02(ప్రజాక్షేత్రం):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం,జానంపేట గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు భద్రాచలం సూర్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ వైద్య శిబిరానికి భద్రాచలం సూర్య హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.గీతా పావని మరియు జనరల్ ఫిజీషియన్ ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్ఎస్ పవన్ రెడ్డి మరియు హాస్పటల్ సిబ్బంది హాజరయ్యారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో హాజరైన పినపాక మండలంలోని పలు గ్రామాలకు చెందిన రోగులను ఉద్దేశించి డాక్టర్ ఎం. గీతాపావని మాట్లాడుతూ ప్రారంభ దశలోనే కిడ్నీ వ్యాధిగ్రస్తులు సరైన చికిత్స తీసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే నిరుపేద కుటుంబాల్లో ఈ కిడ్నీ వ్యాధి బారిన ఎక్కువ మంది పడుతున్నారని కిడ్నీ సమస్యలతో అనేక రకాలుగా బాధించబడుతున్నారని, వీరందరికీ సరైన చికిత్స అందించడానికి భద్రాచలంలోనే సూర్య హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని,ఏజెన్సీ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని,నిరుపేదల సేవే భగవంతుని సేవగా భావించి అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని మీరందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తదుపరి డాక్టర్ ఎన్ ఎస్ పవన్ రెడ్డి మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులు సరైన ఆహార నియమాలు పాటిస్తూ సక్రమంగా డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడినట్లయితే షుగర్ గాని బీపీ గాని కంట్రోల్లో ఉంటాయి వాటి వల్ల ఇతర జబ్బులు వచ్చే అవకాశం ఉండదు. షుగర్ మరియు బిపి కంట్రోల్ లో లేకపోతే కిడ్నీ వ్యాధి బారిన ఇప్పుడు ఎక్కువమంది పడుతున్నారని.వైద్యంలో అనేక ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని ఎవరు ఎలాంటి జబ్బులకు భయపడవలసిన అవసరం లేదని తెలియజేశారు.భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దరిదాపు 300 మంది రోగులను డాక్టర్లు పరీక్షించి వారికి తగు సలహాలు సూచనలతో పాటు సుమారు నాలుగు లక్షల రూపాయల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సూర్య హాస్పిటల్ సిబ్బంది మరియు ఇతర గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో 500 మందితో చేరిన 32 వ వార్డ్ నాయకులు "ఇనకోటి కొండలరావు"

కొండలరావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం,మార్చి 02 (ప్రజాక్షేత్రం):**32 వెయిట్ వార్డుకు చెందినవ్యాపారవెత్త ఇనకోటి కొండలరావు ఆదివారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.జనసేన నగర పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు,దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించబోయే జనసేన ఆవిర్భావ సభ పోస్టరును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ప్రజలలో జనసేన పార్టీ చేసే కార్యక్రమంలకు మంచి స్పందన వస్తుందని జనసేనలో అందరికీ భవిష్యత్తు ఉంటుందని, భవిష్యత్తు లో మరిన్ని మంచి కార్యక్రమాలు జనసేన పార్టీ అధినేత మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పడతారన్నారు.ఈ విధముగా కొండలరావు పార్టీలో జాయిన్ అవ్వడం ఎంతో అన్నందాన్ని ఇచ్చిదాన్నారు. అనంతరం కొండలరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ చేపట్టిన అభివృద్ధి పనులకు అక్రర్షితుడునై జనసేనలో చేరానన్నారు. 32వ వార్డుకు చెందిన వివిధ కులాలకు చెందిన వారంతా జనసేన లోకి తనతో పాటే సుమారు 500 మంది మద్దతుగా వచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన నేతలు హాజరై మాట్లాడారు.పార్టీలో చేరిన వారిలో చౌడవాడ వరహాలనాయుడు,ఆళ్ల అచ్చిబాబు,చౌడవాడ నాయుడు తదితరులు జనసేన పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో సౌత్ సమన్వయ కర్త శివప్రసాద్ రెడ్డి,32 వ వార్డ్ జనసేన అధ్యక్షులు తెలుగు అర్జున్, కార్పొరేటర్ కందులనాగరాజు, మహిళ నాయకురాలు తెలుగు లక్ష్మి, మరియు 32 వార్డ్ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ధర్మపురి టౌన్ , మార్చి 02 (ప్రజాక్షేత్రం) :** జగిత్యాల జిల్లా డిస్ట్రిబ్యూటర్ల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా ఊటూరి ప్రదీప్, జనరల్ సెక్రటరీగా చెందిన మన్నె భాస్కర్ ట్రెజరర్ గా గొల్లపల్లి శ్రీధర్ జాయింట్ సెక్రటరీగా పుల్లూరి దేవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఎన్నికలను సజావుగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఎల్పీజీ డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి హరికృష్ణ రావు , జనరల్ సెక్రటరీ శ్రీ హరిచరణ్ రావు పెద్దపల్లి జిల్లా ఎల్పీజీ డీలర్ల సంఘం అధ్యక్షులు తిరు కోవెల ప్రవీణ్ కుమార్ , రామ్ రెడ్డి కొండపల్లి సతీష్ లకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదవారి కష్టాలను తీర్చడంలో శ్రీపాద ముందుండేవారు..



**ధర్మపురి టౌన్, మార్చి 02 (ప్రజాక్షేత్రం):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అసెంబ్లీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక నంది విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ శ్రీపాద రావు జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఒక సర్పంచ్ స్థాయి నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి మంథని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ వరకు ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి అని,పేదవారి కష్టాలను తన కష్టంగా భావించి వాటి పరిష్కారంలో ఎప్పుడు ముందుండే వారని,వారి కుమారుడు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తండ్రికి తగ్గ తనయుడిగా వారు చూపిన బాటలో నడుస్తూ రాష్ట్రానికి సేవ చేస్తూ ముఖ్యమంత్రి కి వెన్నుదండగ అంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, శ్రీపాద రావు జయంతి వేడుకలను కూడా ప్రభుత్వ పరంగా నిర్వహించడం జరుగుతుందని,వారు చేసిన సేవలు మరువలేనివని,పెద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘనభట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చిల్ముల లక్ష్మణ్, చీపురిశెట్టి రాజేష్, అప్పం తిరుపతి, సింహరాజు ప్రసాద్, సుముక్, రామ్ దిన్ మొగిలి, రాపర్తి సాయికిరణ్, పోచయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్రివిక్రమ్‌పై మరోసారి సంచలన ఆరోపణలు చేసిన పూనమ్ కౌర్

నటి పూనం కౌర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినా ఈ పంజాబీ బ్యూటీకి తెలుగులో మంచి గుర్తింపు ఉంది అని చెప్పవచ్చు. అయితే ఈ భామ ఈ మధ్య వరుసగా దర్శకుడు త్రివిక్రమ్‌ని విమర్శిస్తూ పోస్ట్‌లు పెడుతున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. అంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇదిలావుంటే తాజాగా పోసాని కృష్ణ మురళి అరెస్ట్‌పై పూనం కౌర్ స్పందిస్తూ.. ఈ విషయంలో కూడా త్రివిక్రమ్‌ను లాగి మరోసారి అతడిపై ఆరోపణలు చేసింది.

సోషల్ మీడియా వేదికగా పూనం స్పందిస్తూ.. పోసాని కృష్ణ మురళి చేసిన మరో తప్పు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ఇండస్ట్రీలోకి తీసుకురావడం అంటూ కామెంట్ చేసింది. దీంతో ఈ కామెంట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

పూనమ్ కౌర్ గతంలోనూ త్రివిక్రమ్‌పై పలు సందర్భాల్లో ఆరోపణలు చేసింది. ఆమె తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఇబ్బందులకు త్రివిక్రమ్ కారణమని, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (MAA) కి ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని గతంలో పేర్కొంది.





# కథ చెబితే 'దిల్‌రూబా' బైక్ ఇచ్చేస్తా

సినీ ప్రియులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు నటుడు కిరణ్ అబ్బవరం (Kiran Abbavaram). ఆయన నటించిన కొత్త చిత్రం 'దిల్‌రూబా' (Dilruba) కథేంటో (Plot) చెబితే సినిమాలో తాను వాడిన బైక్‌ను బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అది అంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. ఈ మేరకు ఆ బైక్‌ను చూపిస్తూ నేడు ప్రత్యేక వీడియో షేర్ చేశారు.

"నా కోపం, ప్రేమల సమ్మేళనంగా తెరకెక్కిన చిత్రమే 'దిల్ రూబా'. ఈ బైక్ అంటే నాకెంతో ఇష్టం. మా ఆర్ట్ డైరెక్టర్ ఎంతో శ్రమించి సినిమా కోసం దీనిని తయారు చేశారు. మార్కెట్‌లో ఇది మీకు ఎక్కడా దొరకదు. అందుకే దీనిని మీకు బహుమతిగా ఇచ్చేయాలనుకుంటున్నా. ఈ బైక్‌ను మీ సొంతం చేసుకోవడానికి మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. ఇప్పటివరకూ విడుదలైన మా సినిమా పాటలు, వీడియోలు, ప్రమోషన్స్‌లో మేము మాట్లాడిన విషయాలను ఆధారంగా చేసుకుని కథ ఏమిటనేది మీరు ఆలోచించి చెప్పాలి. క్రియేటివ్‌గా చెప్పిన వాళ్లకు ఈ బైక్ బహుమతిగా ఇస్తా. ఈ బైక్ గెలుచుకున్న వ్యక్తితో ఫస్ట్ డే ఫస్ట్‌షోకు వెళ్తా" అని కిరణ్ చెప్పారు. 'దిల్ రూబా' చిత్రానికి విశ్వకరుణ్ దర్శకత్వం వహించారు. రుక్సర్ ఢిల్లాన్ కథానాయిక. మార్చి 14న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఓటీటీలోకి రాబోతున్న 'తండేల్'..

నాగచైతన్య(Naga Chaitanya ), సాయి పల్లవి(Sai Pallavi) జంటగా నటించిన తండేల్ సినిమా బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపిన విషయం తెలిసిందే. దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి నాగచైతన్య కెరీర్‌లో తొలి రూ.100 కోట్ల చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇక థియేటర్లలో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఓటీటీలో వచ్చేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ తాజాగా తండేల్ ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. తండేల్ సినిమా మార్చి 07 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్యం గ్రామానికి చెందిన జంట రాజు (నాగచైతన్య), సత్య (సాయిపల్లవి). ఇద్దరూ మత్యకారుల కుటుంబాలకు చెందినవారే. చిన్నప్పట్నుంచీ కలిసి పెరిగారు. కలిసి బతకాలనుకున్నారు. సత్యకు రాజు అంటే ప్రాణం. రాజుకు సత్యే లోకం. రాజు చేపల వేటకు వెళ్లి నెలల తరబడి రాకపోయినా... అతని జ్ఞాపకాలతో బతికేస్తుంది సత్య. తనవారికోసం నిలబడే తెగువ, ధైర్యం, మంచితనం.. ఇవన్నీ రాజును తమ జాతికి తండేల్‌గా నిలబెట్టాయ్. అయితే.. చాపలవేటకు వెళ్లి సముద్రంలో ప్రాణాలు కోల్పోతున్న తనవాళ్లను చూస్తూ సత్య మనసులో కలవరం మొదలైంది. ఎలాగైనా రాజుతో చేపలవేట మాన్పించాలని ప్రయత్నించింది. కానీ.. రాజు మాత్రం సత్య మాట వినలేదు. బాధ్యతకోసం కట్టుబడి, తనను నమ్ముకున్నవారి కోసం వేటకు వెళ్లాడు. సత్య మనసు గాయపడింది. తన మాటను పెడచెవిన పెట్టిన రాజును మనసులోంచి చెరిపేయాలనుకుంది. మరొకరితో పెళ్లికి సిద్ధమైంది. ఇంతలో పిడుగులాంటి వార్త. సముద్రంలో చేపలవేటకు వెళ్లిన రాజు బృందం.. అక్కడ తుఫాన్‌లో చిక్కుకొని, అందులోంచి బయట పడే ప్రయత్నంలో తమ ప్రమేయం లేకుండానే పాకిస్తాన్ సముద్ర జలాల్లోకి ప్రవేశించి పాకిస్తాన్ నేవీ అధికారులకు దొరికిపోయారు. ఈ వార్త విని మత్స్యలేశం గ్రామం విలవిలలాడింది. సత్య షాక్‌కు గురైంది. మరి పాకిస్తాన్ కరాచీ సెంట్రల్‌జైల్‌లో బంధీలుగా ఉన్న రాజు బృందం ఎలా బయటపడింది? సత్య వేరొకరిని పెళ్లాడిందా? శత్రుదేశంలో బంధీగా చిక్కుకున్న రాజుకోసం సత్య చేసిన ప్రయత్నాలేంటి? చివరకు సత్య, రాజుల ప్రేమకథ సుఖాంతమైందా? దుఖాంతంగా మిగిలిపోయిందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



# ఆ వీడియోలతో నాకు సంబంధం లేదు

సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోన్న తన వీడియోలను ఉద్దేశించి బాలీవుడ్ నటి విద్యా బాలన్ (Vidya Balan) తాజాగా ప్రత్యేక సందేశం రిలీజ్ చేశారు. ఆ వీడియోలతో తనకు ఏమాత్రం సంబంధం లేదని, అవన్నీ ఏఐ టెక్నాలజీతో క్రియేట్ చేసిన డీప్ ఫేక్‌వని చెప్పారు. నెటిజన్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

"సోషల్‌మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో ఈ మధ్యకాలంలో నాకు సంబంధించిన పలు వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే, అవన్నీ ఏఐ జనరేటెడ్‌వి. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ వీడియోలను సృష్టించడం లేదా వ్యాప్తి చేయడంలో నా ప్రమేయం లేదు. అందులోని కంటెంట్‌ను కూడా నేను ఏమాత్రం అంగీకరించను. కాబట్టి, సోషల్‌మీడియాలో వీడియోలు షేర్ చేసేముందు దయచేసి వాటి గురించి పూర్తి సమాచారం తెలుసుకోండి. ఏఐ జనరేటెడ్ కంటెంట్ మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉంది. అప్రమత్తంగా ఉండండి" అని విద్యా బాలన్ పేర్కొన్నారు. డీప్ ఫేక్ టెక్నాలజీ వల్ల ఇప్పటికే ఎంతోమంది నటీమణులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రష్మిక, దీపికా పదుకొణె, కత్రినా కైఫ్, అలియా భట్ వంటి తారలు ఈ టెక్నాలజీ బాధితులే. సినిమాల విషయానికి వస్తే.. విద్యాబాలన్ కీలక పాత్ర పోషించిన 'భూల్ భూలయ్యా 3' గతేడాది విడుదలై విజయాన్ని అందుకుంది. కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆమె మల్లిక పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించారు.